పేదలకు పట్టాభిషేకం



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు

- 4 డివిజన్‌లలో 1082 మంది అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ
- రాజకీయాలకు అతీతంగా పారదర్శక పాలన : కోలగట్ల

విజయనగరం: అర్హులైన పేదలకు సొంతింటి కల సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అర్హతే ప్రామాణికంగా రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా చేపడుతున్న బృహత్తర కార్యక్రమాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేదలకు సద్వినియోగపడేలా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే గుంకలాం, సారిక, గాజులరేగ ప్రాంతాల్లో 20వేలకు పైగా ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయగా.. తాజాగా మంగళవారం జమ్ము జంక్షన్ సీఆర్ నగర్ ప్రాంతంలో నగరంలోని 4 డివిజన్‌లకు చెందిన 1082 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన పట్టాల్లో 4వ డివిజన్ పరిధిలోని 115 మందికి, 5వ డివిజన్ పరిధిలోని 316 మందికి, 6వ డివిజన్ పరిధిలోని 239 మందికి, 7వ డివిజన్ పరిధిలో 412 మంది లబ్ధిదారులు లబ్ధి పొందారు.



ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన నాలుగు డివిజన్‌లకు చెందిన ప్రజలు

రాజకీయాలకు అతీతంగా పాలన : కోలగట్ల

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పారదర్శక పాలన సాగిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఉద్ఘాటించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 4, 5, 6, 7 డివిజన్‌లలో అర్హత కలిగిన నిరుపేదలకు స్థానిక సీఆర్ నగర్‌లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని పేర్కొన్నారు. నగరంలో గుంకలం, సారిక, గాజులరేగ ప్రాంతాలలో 20 వేలకు పైబడి ఇళ్ల పట్టాలను మంజూరు చేసినట్టు చెప్పారు. పట్టాలను మంజూరు చేయడమే కాకుండా ఇళ్ల నిర్మాణానికి రూ.1,80,000 సహాయంగా అందిస్తున్నట్టు చెప్పారు. అంతేకాకుండా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించే అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అందించిన ఇళ్ల పట్టాల విలువ సుమారు రూ.6 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలో రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తున్నామని గుర్తు చేశారు. అంతేకాకుండా నాలుగు డివిజన్‌ల పరిధిలో ప్రజలకు అవసరమైన రోడ్లు, కాలువలు నిర్మించామని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బలపరిచి గెలిపించాలని కోరారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి స్వప్నాన్ని సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభినందనీయులని అన్నారు. కార్పొరేషన్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, ఏఎంసీ చైర్మన్ శశి భార్గవి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ సంగం రెడ్డి బంగారు నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జోనల్ ఇన్‌చార్జిలు బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, కార్పొరేటర్‌లు మారోజు శ్రీనివాసరావు, గాదం మురళి, పొంతపల్లి మాలతి, ఆల్తి సత్యకుమారి, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమం



చల్లవానితోటలో లబ్ధిదారునకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతుండడంతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చల్లవానితోట సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులు పొందిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందచేశారు. ప్రజా సమస్యలును అడిగి తెలుసుకున్నారు. రహదారులు, డ్రైనేజీలు, ఇంటి బిల్లులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనాయుడు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముందుకే పాలన దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి రాబోయే 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పి.అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, ఎస్.సత్యనారాయణరాజు, సర్పంచ్ పతివాడ వరలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసురావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పతివాడ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఎం.రాధిక, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, ఆర్ఐ మాధురి, సర్పంచ్‌లు ఎం.లక్ష్మణరావు, ఐ.రాఘవనాయుడు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే నగర అభివృద్ధి

- కార్పొరేషన్ కమిషనర్ శ్రీరాములనాయుడు



కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీరాములనాయుడు

విజయనగరం: అందరి సహకారంతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ ఆర్.శ్రీరాములు నాయుడు అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కమిషనర్ శ్రీరాములనాయుడు ప్రత్యేక వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఉచిత రీతిన ఆయనను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని అన్నారు. నూతన ఆవిష్కరణలు, ఆలోచనలతో ముందడుగు వేసే స్వచ్ఛంద సంస్థల సలహాలు సూచనలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అందుకు తగ్గ సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన పరిస్థితుల్లో అదే స్థాయిలో నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక శ్రద్ధతో నగర సుందరీకరణ సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు డా.తిరుమల ప్రసాద్, డా.కృష్ణ శాంతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

విజయనగరం: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 27 నుంచి సమ్మె చేపట్టనున్నట్టు విజయనగరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రంగరాజు, జలగడుగుల కామేశ్ తెలిపారు. కార్పొరేషన్ కమిషనర్ శ్రీరాములనాయుడుకు సమ్మెకు సంబంధించిన వినతిపత్రం మంగళవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారి డిమాండ్లను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్, శాశ్వత పారిశుద్ధ్య కార్మికులతో పాటు, ఇంజినీరింగ్ విభాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు, స్కూల్ స్వీపర్లు, డ్రైవర్లు, టాయిలెట్ వర్కర్లు సమ్మెలోకి వెళ్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన




అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్లు

విజయనగరం: విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాల్గవ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులకు నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ.30.50 లక్షలతో చేపట్టే పనులను స్థానిక కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావుతో కలిసి పనులను ప్రారంభించారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా నగరం రూపుదిద్దుకోవాలన్న ఆలోచనతో నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. దీనివల్లనే అనేక కాలనీలలో, వీధులలో సౌకర్యాలు మెరుగుపడ్డాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని ప్రజలు మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ గాదం మురళి, స్థానిక వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు విడనాడాలి

- ఆర్‌టీసీ ఎన్ఎంయూ జిల్లా కమిటీ



నిరసనలో ఎన్ఎంయూ కార్యకర్తలు

విజయనగరం అర్బన్: ఆర్టీసీ ఉద్యోగులపై అధికారులు తీసుకుంటున్న కక్ష సాధింపు చర్యలు విడనాడాలని ఆర్టీసీ ఎన్ఎంయూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఆర్టీసీ డిపో ఎదురుగా మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జోన్లలో ఒకే విధమైన పరిపాలన జరగడం లేదని ఆరోపించారు. సంస్థ ఎం.డి ఇచ్చే సర్క్యులర్‌ను స్థానిక ఈడీ పాటించకుండా సొంత ఆలోచనలతో పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని ఆస్పత్రుల్లో ఈహెచ్ఎస్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు పీజీరాఫెల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు బి.రామారావు, డిపో కార్యదర్శి కె.చంద్రమౌళి, కేవీఆర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సిరిసహస్ర, అంబేడ్కర్ ఇండియా మిషన్ ప్రతినిధులు

విజయనగరం: ప్రపంచ మేధావులు గర్వించే భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషి మర్చిపోలేనిదని చిన్న శ్రీను సోల్జర్ అధ్యక్షురాలు సిరి సహస్ర పేర్కొన్నారు. విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని ధర్మపురి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా మంగళవారం హాజరయ్యారు. విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు బైకు ర్యాలీ నిర్వహించి, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీ యువకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సిరిసహస్ర మాట్లాడుతూ భారత దేశంలో అన్ని కులాలు, మతాలు, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతిని కోరి, స్వేచ్ఛా జీవితాన్ని, సమాన హక్కులను కలుగజేస్తూ, అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించడం దేశ పౌరులుగా గర్వించదగ్గదని చెప్పారు. అటువంటి మహనీయుని విగ్రహం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరటంతో నూతన విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, ప్రధాన కార్యదర్శి జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీను, దక్షిణామూర్తి,రాజు, అంబేడ్కర్ ఇండియా మిషన్ జిల్లా అధ్యక్షుడు అద్దూరి సీతబాబు, మలిజెడ్డి అప్పారావు, జిల్లా కన్వీనర్ కెల్ల భీమారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి లోపింటి లక్ష్మణరావు స్థానికులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాల నడుమ కార్తీక సమారాధన



కార్తీక సమారాధనలో సత్యనారాయణ వ్రతాలు

విజయనగరం: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలిపేట, ఎస్‌సీఎస్ గార్డెన్ వద్ద జరిగిన కార్తీక సమారాధన సంస్కృతి, సంప్రదాయాల నడుమ సందడిగా సాగింది. ఆర్యవైశ్యులంతా అధిక సంఖ్యలో తరలివచ్చిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో వన సమారాధన నిర్వహించడం అనేది పూర్వం నుంచి ఒక సంప్రదాయంగా వస్తుందని, ప్రజలంతా కలసి మెలిసి ఐకమత్యంగా ఉండాలనే ఉద్దేశంతో నాటి పెద్దలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే వారన్నారు. కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ వ్రతాలు, ఆటలు, పాటలు, హౌసీ, లక్కీడిప్, మ్యూజికల్ చైర్ తదితర వినోద కార్యక్రమంలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ నారాయణమ్ శ్రీనివాసరావు, ప్రాజెక్టు చైర్మన్ కుమ్మరిగుంట శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణమూర్తి, కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి – సంక్షేమం



గ్రామంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనా కాలంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చెల్లూరు గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ప్రభుత్వం నుంచి మంజూరైన సంక్షేమ పథకాలను, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్‌డీ డి.తిరుపతినాయుడు, పంచాయతీ కార్యదర్శి పి.రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బోద అప్పలకృష్ణ, బొంతు పైడినాయుడు, కోరాడ రవికుమార్, ఆదినారాయణ, మండల స్థాయి అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం రూరల్: నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పారదర్శక పాలన సాగించారని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. విజయనగరం మండలం చెల్లూరు గ్రామంలో సుమారు రూ.70 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ భవనాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనివాసరావుల చేతుల మీదుగా, రైతుభరోసా కేంద్రాన్ని జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నడిపేన శశిభార్గవి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, బడుకొండపేట సర్పంచ్ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు బోద అప్పలకృష్ణ, బొంతు పైడినాయుడు, కోరాడ రవికుమార్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో మమేకమైన ఎమ్మెల్యే

పూసపాటిరేగ: పిల్లలూ ఎలా వున్నారు... జగనన్న గోరుముద్ద ఎలా వుంది... పాఠశాలలో చదువు ఎలా వుంది... అని కొండగుడ్డి ఏతపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అడిగారు. మంగళవారం కొండగుడ్డి ఏతపేటలో జరిగిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కుశల ప్రశ్నలు వేశారు. సమాధానాలు రాబట్టారు. నాడు నేడు పథకంలో పాఠశాలకు నూతన తరగతి గదులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. మంజూరుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.అప్పలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు పతివాడ శ్రీనివాసురావు తదితరులు వున్నారు.

లక్ష్యంతో ఉన్నతంగా ఎదగాలి

విజయనగరం టౌన్: ప్రతి ఒక్కరికీ విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, మంచి లక్ష్యంతో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు విద్యార్థులకు సూచించారు. స్థానిక 4ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఎవరైతే లక్ష్య సాధనకు కృషి చేస్తారో వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. అటువంటి సమయంలో మన వ్యక్తిగత జీవితాలను మనతో ఉండే స్నేహాలు చాలా ప్రభావాన్ని చూపుతాయన్నారు. మహిళల రక్షణకు పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన దిశా యాప్‌ను తప్పనిసరిగా మొబైల్స్‌లో నిక్షిప్తం చేసుకుని, ఆపద సమయంలో యాప్ ఉపయోగించి పోలీసుల సహాయాన్ని పొందాలన్నారు. వన్‌టౌన్ ఎస్ఐ రామ గణేష్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ బాధ్యత అందరిదీ..

- పీఎల్‌ఏపీయుఎస్ అదాలత్ అధ్యక్షుడు జస్టిస్ దుర్గయ్య

విజయనగరం అర్బన్: మానవ హక్కుల పరిక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆ దిశగా బాల్యం నుంచి అవగాహన పెంచుకోవాలని ప్రజా ప్రయోజిత సేవల శాశ్వత లోక అదాలత్ (పీఎల్‌ఏపీయుఎస్) అధ్యక్షుడు జస్టిస్ టి.దుర్గయ్య అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తం నిర్వహణలో స్థానిక కళాశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఉభయ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జనార్దన్ నాయుడు అధ్యక్షతన జరిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుభ, మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.గౌరీశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

నెల్లిమర్ల రూరల్: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనాలని టూరిజం బోర్డు రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని సీతారామునిపేట సచివాలయంలో క్రీడా సామగ్రిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ లోపు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

అన్న సమారాధన

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధిలోని కొండపేట గ్రామంలో శ్రీ మాంగల్యగౌరీ సమేత చంద్రమౌళీశ్వర పంచాయతన దేవాలయంలో మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు చంద్రమౌళీ కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

సారిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సారిపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి త్రివేణి, గ్రామ నాయకులు సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ప్రదర్శించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు సేకరించారు.

క్లుప్తంగా

పేద మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: పేదలకు ఉపయుక్తమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. స్థానిక శంకరమఠం జంక్షన్ వద్ద బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డోల మన్మధకుమార్ ఆధ్వర్యంలో జరిగిన పేదలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. దివంగత డోల తన్వి జయంతి సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. డోల మన్మధకుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్దపీట



క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భోగాపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు దుక్క అప్పన్న, సుగ్గు రాము అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజచంద్రపేట పంచాయతీకి మంజూరు స్పోర్ట్స్ కిట్లను వైఎస్సార్‌సీపీ నాయకులు దుక్క అప్పన్న, సుగ్గు రాము మంగళవారం క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో దుక్క రమణ, సచివాలయ కన్వీనర్ పోలిరెడ్డి, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్ఓ



మోపాడ పీహెచ్‌సీలో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్ఓ భాస్కరరావు

డెంకాడ: మండలంలోని మోపాడ పీహెచ్‌సీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎస్.భాస్కరరావు మంగళవారం సందర్శించారు. ఆశా డేని పురస్కరించుకుని ఆశా వర్కర్లతో మాట్లాడారు. ఈ–ఆశా యాప్ వినియోగంపై ఆరా తీశారు. ఆరోగ్యశ్రీ కొత్తకార్డులు, పీఎంజేఏవై తదితర అంశాలను వైద్య అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ యోగితాబాల, ఎంపీహెచ్ఈఓ సత్యనారాయణ, ఎంపీహెచ్ఎస్ సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


డ్వాక్రా సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కల్యాణచక్రవర్తి

నెల్లిమర్ల: డ్వాక్రా సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉండాలని డీఆర్‌డీఏ పీడీ ఎ.కల్యాణచక్రవర్తి అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో నెల్లిమర్ల, గుర్ల మండలాలకు చెందిన వీఓఏలు, సిబ్బందికి ఏరియా కో ఆర్డినేటర్ బంగారమ్మ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ సంఘాలన్ని ఏ గ్రేడ్‌లో ఉండాలని, వసూళ్లు శతశాతం సాధించాలని సూచించారు. అన్ని రుణాలను టార్గెట్ ప్రాప్తికి 15రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. ఇచ్చిన రుణాలు సభ్యులకు జీవనోపాధికి ఉపయోగించాలని తెలిపారు. ఏపీడీ సావిత్రి, డీపీఎంఎల్ హెచ్ జయశ్రీ, ఫైనాన్స్ డీపీఎం జె.లక్ష్మునాయుడు, స్త్రీనిధి ఏజీఎం ఉమా మహేశ్వరరావు, లైవ్ స్టాక్ డీపీఎం వీవీఎస్ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారి అన్న సమారాధన



భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ముగిసిన తర్వాత మూడు లాంతర్లు వద్దనున్న చదురుగుడి ఆవరణలో నిర్వహించే భారీ అన్నసమారాధన మంగళవారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.